ఫార్వర్డ్ బ్లాక్ ఆధ్వర్యంలో ర్యాలీ...

వేలాదిగా తరలివచ్చిన ప్రజలు...

మక్తల్ నవంబర్ 24 వాయిస్ టుడే ప్రతినిధి : నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలో ఏఐఎఫ్బి (ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్) అసెంబ్లీ అభ్యర్థి గవినోల వెంకటరామిరెడ్డి అడ్వకేట్ మాట్లాడుతూ మక్తల్ ప్రజలకు సేవ చేయాలనే ఒక దృఢ సంకల్పంతో మక్తల్ అసెంబ్లీ అభ్యర్థిగా బరిలో ఉన్నట్లు ఆయన తెలిపారు ప్రజలు ఆశీర్వదిస్తే ఎమ్మెల్యేగా గెలిచి ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడానికి కృషి చేస్తానని వారి తండ్రిగారు కూడా కింది స్థాయి నుంచి వచ్చినవారిని ప్రజల ఆకలి బాధలు తనకు తెలుసని మక్తల్ లో ఒక ఇంజనీరింగ్ కాలేజీ ఒక డిగ్రీ కాలేజ్ వంద పడకల ఆసుపత్రి ప్రతి గ్రామంలో సిసి రోడ్లు విద్య వైద్యంపై ప్రత్యేక దృష్టి పెట్టి మక్తల్ ను అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని ఏఐఎఫ్బి %ూ×ఖీదీ% ఎమ్మెల్యే అభ్యర్థి గవినోళ్ల వెంకట్రామరెడ్డి అడ్వకేట్ గుర్తు సింహం గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని కోరారు.

తీగలపల్లి గ్రామం పల్లె ప్రకృతి వనంపై అవగాహన సదస్సు

వాయిస్ టుడే, మహబూబ్ నగర్ జిల్లా: నవాబుపేట్ తీగలపల్లి గ్రామంలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నవాబుపేట్ మండలం తీగలపల్లి గ్రామంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు శ్రమదానం కార్యక్రమాలు నిర్వహించారు ఏడు రోజులపాటు పల్లె ప్రకృతి వనంలో మహబూబ్ నగర్ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొని ఏడు రోజుల్లో శ్రమదాన కార్యక్రమం చేపట్టారు అనంతరం సిద్దోట గ్రామంలో స్కూల్ విద్యార్థులకు పరీక్షలు మంచి మార్కులు తెచ్చుకున్న విద్యార్థులకు ప్యాడ్లు అందజేశారు. విద్యార్థులకు వాతావరణ కలుషితంపై అవగాహన తెలిపారు అదేవిధంగా పరిశుభ్రత పాటించాలని నిత్యం మనం చేసే పనిలో పరిశుభ్రత జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు తల్లిదండ్రులకు తెలిపారు అనంతరం బాల్య వివాహాల పైన తల్లిదండ్రులకు అవగాహన తెలిపారు పెద్దవాళ్లకు ఇప్పుడున్న రాజకీయాలలో ప్రజలు ఓటు పై అవగాహన సందస్సు చేపట్టారు మరియు తీగలపల్లి గ్రామ సర్పంచ్ శాలువాతో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమానికి విలేజ్ సెక్రటరీ నర్మదా, గురుకుల డిగ్రీ కళాశాల యజమాన్యం డాక్టర్ భారతి అధ్యాపకులు, అపర్ణ , ప్రతిభ , డాక్టర్ వాసవి, మరియు విద్యార్థులు పాల్గొని ఏడు రోజుల శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించారు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపికి మద్దతు తెలిపిన MRPS జాతీయ నాయకుడు మంద కృష్ణ మాదిగ...

మక్తల్ నవంబర్ 24 వాయిస్ టుడే ప్రతినిధి :సామాజిక న్యాయం కోసం నినదిస్తున్న ఉద్యమ నేత, సమసమాజ మార్పుకోసం అహర్నిశలు కృషిచేస్తున్న మాదిగ హక్కుల నేత శ్రీ మంద కృష్ణ మాదిగ మక్తల్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి మాది రెడ్డి జలంధర్ రెడ్డికి మద్దతుగా నేడ మక్తల్ పట్టణ కేంద్రానికి రావడం జరిగింది. బి.కొండయ్య పాల్గొనగా.అనంతరం మాట్లాడుతూ మాదిగ హక్కుల %ూజ% వర్గీకరణ గురించి క్లుప్తంగా వివరించడం జరిగింది ప్రతి ఒక్క మాదిగ గళం దండోరా అందరూ కూడా మక్తల్ బీజేపి ఎమ్మెల్యే అభ్యర్థి మాది రెడ్డి జలంధర్ రెడ్డి గారికి మద్దతుగా బీజేపీకి ఓటు వేసి గెలిపించాలని మాట్లాడడం జరిగింది. కార్యక్రమంలో నేతలు బల్ రాంరెడ్డి, కర్నే స్వామి, రాజశేఖర్ రెడ్డి,తిమ్మప్ప, మధువర్ శ్రీనివాసరెడ్డి,ఎమ్మార్పీఎస్ నేతలు వెంకటయ్య, నగేశ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్ తో యువకుడు మృతి

ముస్తాబాద్.నవంబర్. 24 (వాయిస్ టుడే ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన జంగ శ్రీనివాస్ వయసు (25)విద్యుత్ షాక్ తో మృతి చెందాడు.వివరాల్లోకి వెళ్తే సెస్ హెల్పర్ కింద శ్రీనివాస్ విద్యుత్ పనులు చేసేవాడు పోతుగల్ గ్రామంలోని వీరసముద్రం ప్రాంతంలో ట్రాన్స్ఫార్మర్ మరమ్మతులు చేస్తుండగా హై టెన్షన్ వైర్లకు తగిలి విద్యుత్ షాక్ గురికాగా హుటా హుటిన ముస్తాబాద్ పీపుల్స్ హాస్పిటల్ తరలించగా పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్లు చెప్పడంతో అక్కడి నుండి సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యలో శ్రీనివాస్ మృతి చెందాడని బంధువులు తెలిపారు.

యాదవుల ఆత్మీయ సమ్మేళనంలో యాదవుల సంపూర్ణ మద్దతు

బి ఎల్ ఆర్ కే తీర్మానం కార్పొరేటర్ శ్రీదేవి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ నియోజకవర్గం యాదవ సంఘం ఆధ్వర్యంలో ఐడిఎ నాచారంలోని స్వాగత్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి యాదవ్, శాంతి సాయి జెన్ శేఖర్ లు పాల్గొన్నారు. అనంతరం శ్రీదేవి మాట్లాడుతూ లక్ష్మారెడ్డి ని గెలిపించుకున్నట్లయితే ఈ నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలు చూస్తారని, మరి ఉప్పల్ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

బీఆర్ఎస్ పార్టీ అధినేత ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలనలో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉందని అన్నారు. లక్ష్మారెడ్డి ని గెలిపించి అసెంబ్లీకి పంపించాలని తెలిపారు. అనంతరం శాంతి సాయి జెన్ శేఖర్ మాట్లాడుతూ కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు,సంక్షేమ పథకాల ద్వారా ఎంతోమందికి లబ్ధి చేకూరిందని,రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే తప్పకుండా ఎంతో మందికి మేలు జరుగుతుందని అన్నారు. అనంతరం లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటూ పని చేస్తానని,యాదవ సంఘం సంక్షేమానికి కృషి చేస్తానని కారు గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని కోరారు. అనంతరం యాదవ సంఘం నేతలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా సబ్బండ వర్గాల అభ్యున్నతికి కృషి చేసిందని,తమ గొల్ల కురుమలకు చేయూతనిస్తు గొర్రెల పంపిణీ చేయటం గొప్ప విషయమన్నారు. ఈ సందర్భంగా నవంబర్ 30న జరగనున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లుగా యాదవ సంఘం నాయకులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్ ఎర్రగొల్ల మల్లేష్ యాదవ్,సర్వ బాబు యాదవ్,అల్లాడి కృష్ణ యాదవ్,బొడ్డు బాలయ్య యాదవ్, సర్వసత్తయ్య యాదవ్,గడ్డం కృష్ణ యాదవ్,యాదవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటక ఎమ్మెల్సీని సన్మానించిన మున్నూరు కాపులు

కర్ణాటక మాజీ మంత్రి ఎమ్మెల్సీ సీతారామన్ తెలంగాణలో ఎన్నికల ప్రచారానికి రాగా చౌటకూరు మండల పరిధిలోని తడదన్పల్లి టోల్గేట్ వద్ద మున్నూరు కాపు నాయకులు ఆహ్వానం పలికారు.

ఈ సందర్భంగా ఆయన వారితో మాట్లాడుతూ తమ సామాజిక వర్గం సమస్యల పరిష్కారం కోసం అందరూ సమిష్టి కృషి చేయాలి అన్నారు. తాను కూడా మున్నూరు కాపుల సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానన్నారు.

మున్నూరు కాపులు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

అనంతరం ఆయనకు మున్నూరు కాపు సంఘం నాయకులు గజమాలతో ఘనంగా సత్కరించారు.

కార్యక్రమంలో మున్నూరు కాపు నియోజకవర్గ అధ్యక్షుడు మున్నూరు మల్లేష్ పటేల్, గుర్రపు కృష్ణ, నందు, ఆకుల యాదగిరి, ఆకుల శంకర్, భోజరాజు నర్సింలు, చల్ల పాపయ్య, జోగయ్య, అంజయ్య, గణేష్, సురేష్ , మల్లేష్, అంజయ్య, బిక్షపతి, శివంపేట్ మల్లేశం భారీ ఎత్తున మున్నూరు కాపులు స్వాగతం పలికారు.

ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన తులసీ

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (నవంబర్ 24) : ఈరోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా 129 - సూరారం డివిజన్లోని పలు కాలనీలలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద సమక్షంలో టీటీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి మద్దూరి సాయి తులసీ తన పదవికి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ అభివృద్ధిలో అందరి మద్దతు ఉంటే మన ప్రాంతాన్ని శరవేగంగా అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, జి.హేమలత సురేష్ రెడ్డి, ఫిషరీస్ కో-ఆపరేటివ్ మేడ్చల్ జిల్లా చైర్మన్ మన్నె రాజు, మాజీ కౌన్సిలర్ సూర్యప్రభ, సీనియర్ నాయకులు ఎం.ఎస్.వాసు, వారాల వినోద్, కల్పన, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వేములపల్లి లో టిఆర్ఎస్ గడప గడప ప్రచారం

వాయిస్ టుడే నవంబర్ 24 : మిర్యాలగూడ : టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నల్లమోతు భాస్కరరావు గెలుపు కోసం వేములపల్లి లో సర్పంచ్ చిర్ర మల్లయ్య ఆధ్వర్యంలో గడపగడప ప్రచార నిర్వహించారు తెలంగాణ ప్రభుత్వంలో ప్రతి ఇంటికి ప్రతి గడపకు సంక్షేమ అందింది అన్నారు సంక్షేమందని ఇల్లు లేదు అని అన్నారు బిఆర్ఎఫ్ అభ్యర్థి నల్లమోతు భాస్కరావుని అత్యధిక మెజారితో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు నాగవెల్లి శంకర్ మండల ప్రధాన కార్యదర్శి దైద జాన్సన్, తిరుమలేష్, పదో వార్డ్ నెంబర్ పుట్టల సందీప్, పాల్వాయి శ్రీను, పుట్టల సతీష్, పుట్టల పౌలు పాల్గొన్నారు.

బండారి లక్ష్మారెడ్డికి సంపూర్ణ మద్దతు

ఏకగ్రీవ తీర్మానం చేసిన ముస్లిం సోదరులు

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- రామంతాపూర్ జహంగీర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముస్లిం సోదరుల సమావేశంలో ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి,రామంతాపూర్ మసీదుల ముస్లిం సోదరులు ఏకగ్రీవ తీర్మానం చేసి సంపూర్ణ మద్దతు తెలుపారు. అదేవిధంగా తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తానని బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. బి ఎల్ ఆర్ ట్రస్ట్ ద్వారా ఎన్నో పేద కుటుంబాలకు సేవ చేసిన బండారి లక్ష్మారెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి, ఉప్పల్ నియోజకవర్గం నుండి భారీ మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపిస్తాం అంటూ రామంతాపూర్ ముస్లిం సోదరులు అందరూ కలిసి ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కుతుబ్షాహీ,ఉస్మాన్ బిన్ అఫన్, రెహమానియ, మసీదుల కమిటీ సభ్యులు ఇక్రమ్ ఉద్దీన్, అశ్వక్ సహాబ్, గౌస్ సహాబ్ సర్వార్, ఫారుఖ్ భాయ్,జహంగీర్ ఖాన్, యూసఫ్ భాయ్, మస్తాన్, మజర్, హలీమా,నాగలక్ష్మి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వాహనానం తనిఖీ

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి నవంబర్ 24: శాసనసభ ఎన్నికల్లో భాగంగా ఎన్నికల ప్రచారానికి వచ్చిన చొప్పదండి ఏం ఎల్ ఏ సుంకే రవి శంకర్ వాహనాన్ని తనిఖీ చేసిన ఎస్ ఐ శ్రీకాంత్ .ఎన్నికల కోడ్ లో బాగంగా తడగొండ వద్ద ఎస్ ఐ అధ్వర్యంలో లో వాహనాలు తనిఖీ చేస్తుండగా చొప్పదండి ఏం ఎల్ ఏ సుంకే రవి శంకర్ ఎన్నికల ప్రచారం ముగించుకొని తిరిగి వెళ్తుండగా ఎస్ ఐ శ్రీకాంత్ ఏం ఎల్ ఏ వాహనాన్ని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఏం ఎల్ ఏ తన వాహనం నుండి కిందకు దిగి పోలీసులకు సహకరించారు.

చించోడు అభిమన్య రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో వందమంది చేరిక

సొంత గొట్టికి చేరిన మన్నెగూడ తాండ వాసులు

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా: బాలనగర్ మండల్ బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై బాలానగర్ మండలంలోని మన్నెగూడ తండాకు చెందిన 100 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు. గురువారం రాజాపూర్ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ ఆఫీసులో వీరికి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు 55 సంవత్సరాలుగా తండాలను ఏమాత్రం పట్టించుకోలేదని బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతే తండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా గుర్తించి రవాణా సౌకర్యాలతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలను గిరిజనులను దృష్టిలో పెట్టుకుని చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి వెంటే మేమంతా అంటూ అందుకే పార్టీలో చేరినట్లు రాజు నాయక్ తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేసి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి రాజాపూర్ ,బాలనగర్ మండల్ బిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో

అసదుద్దీన్ బహిరంగ సభ

జూబ్లీహిల్స్ నవంబర్ 24 వాయిస్ టుడే: షేక్పేట్ డివిజన్లోని ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహించారు ఈ యొక్క సభలో వారు మాట్లాడుతూ ఎంఐఎం పార్టీ నుండి జూబ్లీహిల్స్ ఎంఐఎం అభ్యర్థి రషీద్ ఫరాజ్ ఉద్దీన్ ను గెలిపియాలని తెలియజేశారు మరియు ప్రజల్లో ఉండి ప్రజలకు ఏ సేవా కావాలో పూర్తి చేస్తామని తెలియజేశారు ఏ సమస్య ఉన్న అతనికి తెలిపితే వెంటనే స్పందిస్తాడు కావున జూబ్లీహిల్స్ లోని భారీ మెజార్టీతో 30వ తేదీ నాడు పతంగ్ గుర్తుకు ఓటు వేసి ఎంఐఎం పార్టీని గెలిపించాలని ప్రజలతో కోరారు. . ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ ఇంచార్జ్ అన్వర్ సాదత్ జానీ మియా ఇతర ఎంఐఎం కార్యకర్తలు పాల్గొన్నారు.